# హారతులు

## శేజారతి

(రాత్రి గం॥ 10 లకు ధూప దీప నైవేద్యానంతరము
5 వత్తులతో హారతి యివ్వాలి)

1. ఓవాళూ ఆరతీ మాఝ్యా సద్గురునాథా -
మాఝా సాయినాథా
పాంచాహీ తత్త్వాంచా దీప - లావిలా ఆతా
నిరాకరాచీ స్థితి కైసీ ఆకారా ఆలీ - బాబా ఆకారా ఆలీ
సర్వ్యాఘటీ భరూని ఉరలీ సాయి మా ఉలీ ॥ఓవాళూ॥ 1

రజ తమ సత్త్వ తిఘే బాబా మాయా ప్రసవలీ
బాబా మాయా ప్రసవలీ
మాయేచియే పోటీ కైసీ - మాయా ఉద్భవలీ ॥ఓవాళూ॥ 2

సప్తసాగరీ కైసా బాబా ఖేల్ మాండీలా - బాబా ఖేల్ మాండీలా ।
ఖేళూనియ ఖేల్ అవఘా - విస్తార కేలా ॥ఓవాళూ॥ 3

బ్రహ్మాండీచీ రచనా కైసీ రాఖవిలీ డోలా -
బాబా దాఖవి లీడోలా ।
తాకాహ్మణే మాఝూ స్వామీ - కృపాళూ భోళా ॥ఓవాళూ॥ 4

భావము:

1. ఓ సద్గురునాథా! నీకు హారతి, పంచతత్త్వములచే దీపములను వెలిగించెదను. నిరాకారుడవు ఆకారము నెట్లు పొందితివి? సర్వమును వ్యాపించి యింకనూ శేషించి యున్నావు.
2. సత్త్వరజ స్తమో గుణములచే మాయ ఉద్భవించినది. దాని నుండి 2వ మాయ ఎట్లు ఉద్భవించెనుర్ఝు
3. సప్త సాగరములను నీ క్రీడా స్థలములుగా చేసుకొని, అంతటా విస్తరించి, నీ మహిమను ప్రకటించు చున్నావు.
4. విస్తారమైన బ్రహ్మాండ రచనను దర్శింప చేసితివి. నా సద్గురు స్వామి కృపాళువు. కపటము లేనివాడు అని తుకారము కీర్తించు చున్నాడు.

2. లోపలే జ్ఞానజగీ! హిత నేణతీ కోణీ
అవతార పాండురంగ । నామశేవిలే జ్ఞానీ
ఆరతీ జ్ఞానరాజా । మహాకైవల్య తేజా
సేవితీ సాదుసంతా । మమవేధలా మార్ఝా ॥ఆ-జ్ఞా॥ 1
కనకాచే తాట కరీ - ఉభ్యా గోపికా నారీ
నారద తుంబరహో । పామగాయనకరీ ॥ఆ-జ్ఞా॥ 2
ప్రగట గుహ్యా బోలే । విశ్వ బ్రహ్మాచి కేలే
రామ జనార్థనీ । సాయీ మస్తక శేవిలే ॥ఆ-జ్ఞా॥ 3

భావము:

1. ఈ జగమున జ్ఞానము లోపించి సర్వులు హితమును కోల్పోయిరి. నీవు పాండురంగని యవతారమని జ్ఞానులు చెప్పుచున్నారు. ఓ జ్ఞానరాజా! (ఓ జ్ఞానేశ్వర మహారాజా) మహాకైవల్య తేజా! సంతులు, సాధువులు మనస్సున నిన్ను ధ్యానించి సేవించు చున్నారు.
2. గోపికలు బంగారు పళ్ళెరములలో పంచారతి వెలిగించి యున్నారు. నారద తుంబురులు సామగానము చేయుచున్నారు.
3. నీ గుహ్యమైన బ్రహ్మరూపమును విశ్వమునకు ప్రకటితము చేసితివి, గావున రామ జనార్థన స్వామీ మీ పాదములపై శిరస్సు నుంచెదను.

**3.** ఆరతి తుకారామా! స్వామి సద్గురు ధామా
సచ్చిదానంద మూర్తి! పాయ దాఖవి ఆహ్మా ॥ఆ-తు॥ 1
రాఘవే సాగరాంత - జైసే పాషాణ తారిలే
తైసే హేతుకోబాచే । అభంగ రక్షిలే ॥ఆ-తు॥ 2
తుకితా తులనేసీ । బ్రహ్మ తుకాలసి ఆలే
హ్మణోనీ రామేశ్వర చరణీ మస్తక ఠేవిలే ॥ఆ-తు॥ 3

భావము:

1. ఆరతి తుకారామా! స్వామీ సద్గురురూపా, సచ్చిదానంద మూర్తీ! నీ పాద దర్శనమిమ్ము.

2. సాగరముపై, సేతువుగ పేర్చిన పాషాణములను రాముడు తన పాదములతో పవిత్రము చేసినట్లే, తుకారాముని అభంగములు నీ వలన నీటి నుండి రక్షింపబడినవి.

3. ఆయన మహిమను బట్టి తుకారాము బ్రహ్మస్వరూపుడే. అందుకే రామేశ్వరుడు అతని పాదముల యందు శిరము వంచినాడు.

4. (చరణములోని చివరి వాక్యము తప్ప మిగిలినవి రెండు సార్లు పాడవలెను)

జైజై సాయినాథ ఆతా పహుడావే మందిరీ హో
అళవితో సప్రమే తుజలా - ఆరతి ఘేవునికరీ హో ।।జైజై।।

రంజవిసీ తూ మధుర బోలునీ -
మాయ జశీ నిజ ములా హో
భోగిసి వ్యాధీ తూచ హరునియా
నిజసేవక దుఃఖాలా హో
ధావుని భక్తవ్యసన హరిసీ - దర్శన దేసీ త్యాలా హో
ఝూలే అసతిల కష్ట అతీశయ - తుమచే
యా దేహాలా హో ।।జైజై।। 1

క్షమా శయన సుందర హీ శోభా
సుమన శేజ త్యావరీ హో
ఘ్యావీ థోడీ భక్త! జనాంచీ పూజ అర్చాకరీ హో
ఓవాళీలో పంచప్రాణ । జ్యోతి సుమతీ కరీహో
సేవా కింకరభక్త ప్రీతీ - అత్తర పరిమళ వారి హో ॥జైజై॥ 2

సోడేని జాయా దుఃఖ వాటతే ।
సాయి త్వచ్చరణాసీ హో
అజ్ఞేస్తవ హా అశీప్రసాద । ఘేవుని చిజసదనాసీ హో
జాతో ఆతా యేవు పునరపి । త్వచ్చరణాచే పాశీ హో
ఉఠవూ తుజలా సాయిమాఉలే - చిజమిత సాధాయాసీ హో ॥జైజై॥ 3

భావము:

సాయినాథా! జయము జయము. ఇప్పుడు నీవు ఈ మందిరములో శయనింపుము. ప్రమే పూర్వకమైన ఆరతిచ్చి జోలపాటలను పాడెదను.

1. తల్లి తన మధురోక్తులతో బిడ్డను సంతోష పరచినట్లు నీవు కూడా మమ్మ్మ నీ మహిమచే రంజింపచేయుదువు. నీ సేవకుల వ్యాధులను, దుఃఖములను హరించి సుఖింప చేయుదువు. భక్తుల బాధలను తొలగించి, వారికి దర్శనము యిచ్చి అలసినావు. సాయినాథా జయము జయము.

2. క్షమయనే శయ్యపై సౌమనస్యమును సుగంధ పుష్పములుంచ బడినవి. భక్తులిచ్చు బూజలను, ఉపచారములను స్వీకరించుము.  మా పంచప్రాణములను హారతిగా, సుమతిని జ్యోతిగానూ అర్పింతుము.  భక్తులము, నికింకరులము అయిన మా భక్తియే సుగంఘ పరిమళ భరితమైన అత్తరు, పన్నీరు. వీనిని స్వకరించుము. సాయినాథా జయము జయము.

5. ఆతాస్వామీ సుఖేనిద్రా కరా అవదూత । (బాబా) కరా సాయీనాథా
చిన్మయ నిజసుఖధామా జావుని పహుడా ఏకాంతా
వైరాగ్యచా కుంచా ఘేఉని చౌకఝూడిలా। (బాబా) చౌకఝూడిలా
తయావరీ సుప్రేమచా శిడకావాదిధలా ॥ ॥ఆతా॥ 1
పాయఘుడ్యా ఘూతల్యా సుందర నవవిధా భక్తీ ।
(బాబా) నవవిధా భక్తీ
జానాంచ్యా సమయా లావుని ఉజళల్యా జ్యోతీ । ॥ఆతా॥ 2
భావార్థాతా మంచక హృదయకాశీ టాంగిలా ।
(బాబా) కాశా టాంగీలా
మనాచీ సుమనే కరునీ కేలే బాబా శేజేలా ॥ ॥ఆతా॥ 3
ద్వేతాచే కసాటలావునీ ఏకత్రకేలే । బాబా ఏకత్రకేలే
దుర్బుద్ధీంచ్యా గాంఠీ సోడునీ పడదే సోడిలే ॥ఆతా॥ 4

ఆశాతృష్ణా కల్పనేచా సోడునిగలబల । బాబా సోడుని గలబలా
దయా క్షమా శాంతి దాసీ ఉభ్యా సేవేలా ।    ।।ఆతా।। 5
అలక్ష్య ఉన్మని ఘేవుని బాబా నాజుక దుశ్వాలా ।
బాబా నాజుక దుశ్వాలా
నిరంజన సద్గురు స్వామీ నిజవిలే శేజేలా ।।    ।।ఆతా।। 6

భావము ః

1. స్వామీ సాయినాథా అవదూతా, చిన్మయ స్వరూప ఇక సుఖముగా నిద్రించు. ఏకాంతముగ ఆత్మభావము నందు స్వసుఖ సమాధిలో నిద్రించు.
2. సుందర రత్న శయ్యపై కెక్కుటకు నవవిధ భక్తులను మెట్లుగా నిల్పితిని. జ్ఞానమను దీపమును వెలిగించితిని. ఇక సుఖముగ శయనింపుము.
3. హృదయములోని భక్తి యను మంచముపై సద్భావములను పుష్పములతో అలంకరించిన పాన్పును సిద్ధము చేసితిని. ఇక సుఖముగ శయనింపుము.
4. ద్వైతమను కవాటమును బిగించితిని. దుర్బుద్ధియనే ముడుతను తొలగించి, తెర వేసితిని. ఇక సుఖముగ నిద్రించుము.

5. ఆశా మోహములతో కూడిన భావములను విడచి దయ, క్షమ, శాంతులను నా భావములు నీ సేవకై దాసుల వలె నిల్చియున్నారు. ఇక సుఖముగ నిద్రించుము.

6. నిష్కామమైన ధ్యానమను శాలువను పాన్పుపై వేసి, నిరంజనుడైన సద్గురు స్వామిని పరుండ చేయుదుము. ఓ సాయిబాబా, ఇక సుఖముగ నిద్రించుము.

6. పావలా ప్రసాద ఆతా విఠోనిజావే
ఆపులాతో శ్రమ కళో యేతసే భావే 1

ఆతా స్వామీ సుఖే నిద్రాకరా గోపాళ సాయిదయాళా
పురలే మనోరథ జాతో ఆపులే స్థళా ।ఆతా ॥ 2

తుహ్మాసీ జాగవూ ఆహ్మా ఆపుల్యా చాడా
శుభాశుభ కర్మేదోష హరావయా పీడా ॥ఆతా॥ 3

తుకాహ్మణే ధిదలే ఉచ్ఛిష్టాచే భోజన్
నాహి నివడిలే ఆహ్మా ఆపుల్యాభిన్న ॥ఆతా॥ 4

శ్రీ సచ్చిదానంద సద్గురు సాయినాథ మహారాజ్ కీ జై !

జై గురుదేవదత్త ॥

భావము:

1. విఠలా! మీ ప్రసాదము లభించినది.  ఆలోచింపగా మీ శ్రమయంతయు మాకర్థమైనది.  దయాళుడవైన ఓ సాయీ, సుఖముగా నిద్రించుము.
2. మనోరథములు ఈడేరినవి మేము యిండ్లకు వెళ్ళెదము.
3. మా కష్టములను విన్నవించుకొనుటకై నిన్ను లేపుదుము. శుభాశుభ కర్మ, దోష, పీడా పరిహారము గావించుకొందుము.
4. మీపై యితర భావము నుంచక మాలో ఒకనిగా భావించితిమి. మీ ఉచ్ఛిష్ట భోజనము ప్రసాదముగా లభించినందులకు ధన్యులమైతిమి.

ఓం శ్రీ సాయినాథాయ నమః

ఓం శాంతిః  శాంతిః  శాంతిః

ఓం తత్సత్